**S-12-A**

# మధ్యంతర పరీక్షలు (2018 - 19)

## సాంఘికశాస్త్రం

(తెలుగు మాధ్యమం)

**పార్టు - ఎ & బి**

తరగతి : 7 (గరిష్ఠ మార్కులు: 80) సమయం: 2.45 గం॥

విద్యార్థులకు సూచనలు :

1. ప్రశ్నాపత్రంలో (పార్ట్ ఎ , బి) రెండు విభాగాలుంటాయి.
2. పరీక్ష ప్రారంభంలోనే పార్ట్ - ఎ తో పాటు పార్ట్ - బి పేపరు కూడా ఇవ్వబడుతుంది.
3. ప్రశ్నపత్రము (పార్ట్ ఎ & బి) చదువుకోవడానికి 15ని.లు జవాబులు రాయడానికి 2.30ని సమయం ఉంటుంది.
4. పార్ట్-ఎ లోని ప్రశ్నలకు సమాధానాలు సమాధాన పత్రంలోనే రాయాలి. పార్ట్-బి లో ప్రశ్నలకు సమాధానాలు ప్రశ్న పత్రంలోనే రాయాలి.
5. పార్టు - ఎ లో మూడు సెక్షన్లు ఉంటాయి.
6. అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయాలి.
7. సమాధానాలు స్పష్టంగా రాయాలి.
8. సెక్షన్-3 లో మాత్రమే అంతర్గత ఎంపిక ఉంటుంది.

మార్కులు : 60 **పార్టు - A** సమయం: 2 గం॥

### విభాగం - I

గమనిక : 1. అన్ని ప్రశ్నలకు జవాబులు వ్రాయండి. 4 × 2 = 8 మా ॥

2. ప్రతి ప్రశ్నకు 2 మార్కులు

1. వ్యవసాయాభివృద్ధికి కాకతీయులు చేసిన కృషిని నీవు ఏ విధంగా అభినందిస్తావు ?
2. సముద్రమట్టాన్ని ఎలా లెక్క గడతారు ?
3. గోదావరి నది పడమటి నుండి తూర్పునకు ప్రవహిస్తుంది. ఎందుకు ?
4. చోళులు చేపట్టిన నీటి పారుదల అభివృద్ధి పనులను వివరించండి.

### విభాగం - II

గమనిక : 1. అన్ని ప్రశ్నలకు జవాబులు వ్రాయండి. 5 × 4 = 20 మా ॥

2. ప్రతి ప్రశ్నకు 4 మార్కులు.

5. మానవ జీవన విధానంలో సముద్రాలు ఏ విధంగా ఉపయోగపడుతున్నాయి.

P.T.O

6.

| కాకతీయ రాజులు | పరిపాలనా కాలం |
|---|---|
| 1. రెండవ ప్రోలరాజు | క్రీ.శ. 1116-1157 |
| 2. రుద్రదేవుడు | క్రీ.శ. 1158-1195 |
| 3. గణపతిదేవుడు | క్రీ.శ. 1199-1262 |
| 4. రుద్రమదేవి | క్రీ.శ. 1262-1289 |
| 5. ప్రతాపరుద్రుడు | క్రీ.శ. 1289-1323 |

పై సమాచారాన్ని చదివి, క్రింది ప్రశ్నలకు జవాబులివ్వండి.

i) పై వారిలో రెండవ పాలకుడెవరు ?

ii) పై వారిలో పాలకరాలు స్త్రీ ఎవరు ?

iii) గణపతిదేవుని పరిపాలనా కాలమేది ?

iv) చివరి రాజ్య పాలకుడెవరు ?

7. వ్యవసాయం – నీటిపారుదల

వ్యవసాయంలో నూతన అభివృద్ధి చర్యలు చేపట్టుట ద్వారా చోళులు చాలా విజయాలు సాధించారు. కావేరి బంగాళాఖాతంలో కలిసే ముందు చిన్న పాయలుగా విడిపోయి తీరాలను సారవంతం చేయుటతో పాటు పంటలకు కావలసిన నీటిని అందిస్తుంది. డెల్టా ప్రాంతంలో వరదలు నివారించుటకు ఆనకట్టలు కట్టి పొలాలకు నీరందించడానికి కాలువల నిర్మాణం చేపట్టారు. కొన్ని ప్రాంతాలలో బావుల త్రవ్వకం ద్వారా, మరికొన్ని ప్రాంతాల్లో చెరువుల నిర్మాణం ద్వారా వ్యవసాయ భూములకు నీరందించారు.

పై అంశాన్ని చదివి వ్యాఖ్యానించండి.

8. "వరదలు వ్యవసాయాభివృద్ధికి తోడ్పడుతాయి".

పై వాక్యంపై నీ అభిప్రాయాన్ని వివరించండి.

9. చెరువులు ఎలా నిర్మిస్తారు ?

## విభాగం - III

గమనిక : 1. అన్ని ప్రశ్నలకు జవాబులు వ్రాయండి. 4 × 8 = 32 మా ॥

2. ప్రతి ప్రశ్నకు అంతర్గత ఎంపిక కలదు. వాటినుండి ఒకటి ఎంపిక చేసుకొని వ్రాయాలి.

3. ప్రతి ప్రశ్నకు 8 మార్కులు.

10. జలచక్రంలోని ప్రధాన దశలను వివరించండి.

(లేదా)

చోళుల కాలంనాటి దేవాలయాల విశిష్టత ఏమిటి ?

11. **కాంటూరు రేఖలు**

సమానమైన ఎత్తుగల ప్రాంతాలను కలుపుతూ గీసే రేఖను కాంటూరు లేదా సమతల రేఖ అంటారు. నింపూరు గ్రామ పటంలో ఆ గ్రామం గుండా పోతున్న ఒక గీత, అది 50 మీటర్ల కాంటూరు రేఖ. ఆ గీతపై ఉన్న అన్ని ప్రదేశాలు 50 మీటర్ల ఎత్తులో ఉంటాయి. భూస్వరూపాన్ని బట్టి ఈ కాంటూరు రేఖలు వంకరటింకరగా ఉండవచ్చు. ఇవి ఒకదానికొకటి ఖండించుకోవు. రెండు కాంటూరు రేఖల మధ్య దూరం ఆ భూమి స్వరూపంపై ఆధారపడి ఉంటుంది. భూమి వాలుగా ఉంటే కాంటూరు రేఖలు ఒకదానికొకటి దగ్గరగా ఉంటాయి.

పై అంశాన్ని చదివి ఈ క్రింది ప్రశ్నలకు జవాబులు వ్రాయండి.

i) కాంటూరు రేఖలు అనగానేమి ?

ii) నింపూరు గ్రామం సముద్ర మట్టానికి ఎంత ఎత్తులో ఉంటుంది ?

iii) కాంటూరు లైను ఆకారం ఏ విధంగా ఉంటుంది ?

iv) కాంటూరు రేఖకు మరియొక పేరేమి ?

(లేదా)

ఈ క్రింది అంశాలకు సరియైన చిహ్నాలను గీయండి.

ఎ) మీటరు గేజ్ రైలు మార్గం బి) నది సి) దేవాలయం డి) తపాలా కార్యాలయం

12. ఉత్తర మేరూర్‌లోని ఎన్నికలు ప్రస్తుత పంచాయితీరాజ్ ఎన్నికలతో ఎలా విభేదిస్తున్నాయి.

(లేదా)


మత్స్యకారులు డబ్బుకోసం మధ్యవర్తులపై ఆధారపడకుండా ఉండాలంటే మీరే పరిష్కార మార్గాలు సూచిస్తారు.

13. మీకు ఇవ్వబడిన భారతదేశ పటంలో ఈక్రింది అంశాలను గుర్తించండి.

A. 1. కృష్ణానది 2. కళింగ 3. వేంగి 4. మధురై

(లేదా)

B. 1. ఢిల్లీ 2. అమరావతి 3. బెంగుళూరు 4. భోపాల్



Regd. No. ____ **S-12-B** Marks : ____

# మధ్యంతర పరీక్షలు (2018 - 19)

## సాంఘికశాస్త్రం

**(తెలుగు మాధ్యమం)**

**పార్టు - బి**

తరగతి : 7 (గరిష్ఠ మార్కులు: 20) సమయం : 30 ని॥

| విద్యా ప్రమాణాలు | $AS_1$ | | | | | | $AS_2$ | | $AS_3$ | | $AS_4$ | $AS_5$ | | $AS_6$ | | | మొత్తం | గ్రేడు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| కేటాయించిన మార్కులు | 32 | | | | | | 8 | | 12 | | 8 | 12 | | 8 | | | 80 | |
| ప్రశ్నల సంఖ్య | 2 | 3 | 4 | 9 | 10 | 14-27 | 7 | 8 | 6 | 11 | 12 | 13 | 28-31 | 1 | 5 | 32 - 33 | | |
| పొందిన మార్కులు | | | | | | | | | | | | | | | | | | |
| మొత్తం | | | | | | | | | | | | | | | | | | |

విద్యార్థి పేరు : .................................................... క్రమ సంఖ్య : ..............................

విద్యార్థులకు సూచనలు :

1. అడిగిన ప్రశ్నకు తగిన సమాధానం బ్రాకెట్లలో గుర్తించండి.
2. 'పార్ట్-బి' సమాధానాలు ఈ ప్రశ్నాపత్రంనందే వ్రాసి పార్ట్-ఎ సమాధాన పత్రమునకు జతచేసి ఇవ్వవలెను.
3. ప్రతి ప్రశ్నకు 1 మార్కు
3. అన్ని ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.

20 × 1 = 20

14. ఒక ప్రదేశం ఎత్తు కొలుచుటకు ............ అవసరం. [ ]

ఎ) భూఉపరితలం బి) సముద్ర అంతర్భాగం

సి) భూ అంతర్భాగం డి) సముద్ర మట్టం

15. పటాల వలన ఉపయోగం [ ]

ఎ) ప్రాజెక్టుల ముంపు ప్రాంతాలను గుర్తించడానికి

బి) రోడ్లు వేయడానికి

సి) పై రెండు డి) ఏదీకాదు

16. భూమి ఉపరితలంపై నీటి శాతం [ ]

ఎ) 71%   బి) 29%   సి) 66%   డి) 80%

17. మన రాష్ట్రంలోని ప్రధాన డెల్టాలు [ ]

ఎ) కృష్ణ, గోదావరి   బి) కావేరి, పెన్నా

సి) గోదావరి, మహానది   డి) కావేరి, మహానది

18. వర్షపాతంను కొలుచుటకు ఉపయోగించు పరికరం [ ]

ఎ) వర్షమాపని   బి) భారమితి   సి) లాక్టోమీటర్   డి) అమ్మీటర్

19. ఈ నీరు ప్రజలందరి ఆస్తి [ ]

ఎ) నదులలో నీరు   బి) భూగర్భ జలాలు

సి) పై రెండూ   డి) ఏవీకావు

20. ప్రాచీన కాలంలో చెరువుల నిర్మాణం వీరు చేపట్టారు ? [ ]

ఎ) రాజులు   బి) సైన్యాధ్యక్షులు

సి) నాయకులు   డి) పైవారందరూ

21. అంతర్జాతీయ రవాణాకు సహజ మార్గాలు [ ]

ఎ) నదులు   బి) కాలువలు   సి) సముద్రాలు   డి) చెరువులు

22. సముద్ర నీటి రుచి ............... గా ఉంటుంది. [ ]

ఎ) చప్పగా   బి) ఉప్పగా

సి) తీయగా   డి) పైవేవీకావు

23. వేయి స్తంభాల గుడి గల ప్రదేశం ....... [ ]

ఎ) వరంగల్   బి) జనగాం   సి) ఆలేరు   డి) హనుమకొండ

24. మహాభారతం తెలుగులో వ్రాసినవారు [ ]

ఎ) నన్నయ   బి) తిక్కన   సి) ఎర్రాప్రగడ   డి) పైవారందరూ

25. చోళ పరిపాలకుడు [ ]


ఎ) పులకేశి   బి) దంతిదుర్గుడు   సి) హర్షుడు   డి) రాజరాజ-1

26. కల్హణుడు రచించిన గ్రంథం [ ]

ఎ) రామాభ్యుదయం
బి) రాజతరంగిణి
సి) మేఘసందేశం
డి) అమరకోశం

27. గంగైకొండ చోళపుర నిర్మాత [ ]

ఎ) రాజరాజ-I
బి) రాజేంద్ర చోళ
సి) రాజరాజ-II
డి) విజయాలయుడు




పై పటమును పరిశీలించి ఈ క్రింది ప్రశ్నలకు జవాబులిమ్ము.

28. ఆంధ్రప్రదేశ్‌లో ఎన్ని జిల్లాలు కలవు ? [ ]

ఎ) 10 బి) 15 సి) 18 డి) 13

29. అతిపెద్ద జిల్లా ఏది ? [ ]

ఎ) ప్రకాశం బి) గుంటూరు సి) కర్నూలు డి) అనంతపురం

30. కోస్తా జిల్లాను గుర్తించుము. [ ]

ఎ) ప్రకాశం బి) చిత్తూరు సి) కర్నూలు డి) కడప

31. ప్రకాశం జిల్లాకు తూర్పు సరిహద్దుగా ఉన్న జిల్లా ఏది ? [ ]

ఎ) గుంటూరు బి) కర్నూలు

సి) నెల్లూరు డి) బంగాళాఖాతం

32. వీరి కాంస్య విగ్రహాలు ప్రపంచంలో అందమైనవిగా పరిగణించారు. [ ]

ఎ) పల్లవుల బి) చోళుల సి) కాకతీయుల డి) రాష్ట్రకూటుల

33. తుఫానుల వల్ల కలిగే తక్షణ దుష్ఫలితాలు [ ]

ఎ) జననష్టం బి) పంటనష్టం

సి) ఆస్తినష్టం డి) పైవన్నీ